తిరుమలలో ఘనంగా పార్వేట ఉత్సవం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి పార్వేట ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీమలయప్పస్వామివారు తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపంలో పుణ్యాహం, ఆరాధన, నివేదనం జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదార్లకు తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి. శ్రీ కృష్ణస్వామి వారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. తరువాత శ్రీమలయప్పస్వామివారు ముందునకు కొంత దూరం పరుగెత్తి వారి తరపున అర్చకులు బాణం వేసి వెనుకకు వచ్చారు. ఇలా మూడుసార్లు జరిగింది. శ్రీమలయప్ప స్వామివారు ఉత్సవం పూర్తయి మహాద్వారంకు వచ్చి హత్తీరాంజీవారి బెత్తంను తీసుకొని సన్నిధిలోనికి వేంచేశారు. ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవం ఘనంగా ముగిసింది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, ఎస్ఇ -2 జగదీశ్వర్ రెడ్డి, లోకనాథం, ఉన్నతాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

కర్షకుడు 'కంది'పోయెు..!

- ఈ దఫా చేలల్లో విస్తృతంగా కంది సాగు
- వర్షాభావంతో దెబ్బతిన్న పంటలు
- చేతికందొచ్చే కొంత పంటపైనా చీడపీడలు
- దిగుబడి లేక నష్టాలే
- వాతావరణ మార్పులే కారణమంటున్న అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకన్నీ కష్టాలే మిగిలాయి. అందుకు వర్షాభావ పరస్థితులే కారణమనే తెలుస్తోంది. ఈ ఏడాధి జిల్లాలో లక్ష హెక్టార్లకు పైగా వేరుశనగ పంటను రైతులు సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులతో తూర్పు మండలాల్లో ఎక్కువ మంది మెట్ట ప్రాంతాల్లో కంది సాగుపై ఆసక్తి చూపారు. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో వేరుశెనగ ఉసురుమనిపిస్తే కంది రైతులకు కష్టాలు మిగిల్చింది. రైతులు ఎటు చూసినా కష్టాలు నష్టాలు తప్పడం లేదు పదేళ్ల కాలం నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. వేరుశెనగ రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న వేరుశనగ ఏటా నష్టాలు తెచ్చి పెట్టడం వేరుశెనగ రైతులు తీవ్ర నష్టాలతో అతలాకుతలం అవుతున్నారు. ఈ ఏడాది వర్షాలలేమి కారణంగా వేరుశెనగతో పాటు కందిపంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రైతులు నష్టపోయారు. తమను గట్టెక్కిస్తుందని కొండంత ఆశతో మొట్ట భూముల్లో కంది పంటను సాగు చేశారు. వాతావరణ మార్పులు చోటుచేసుకోవడంతో పాటు చీడ,పీడలు వెంటాడడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. జిల్లాలో రైతులు అత్యధిక శాతం మంది వర్షాలను నమ్ముకొని పంటలు సాగుచేశారు. ఖరీఫ్‌లో వర్షాధారం కింద అంతర్, ప్రధాన పంటలుగా వర్షాధారం కింద దాదాపు 80వేల హెక్టార్లు కంది సాగు చేశారు. సాగు చేసిన వేరుశెనగ పంట రైతులను నట్టేట ముంచింది. అంతర్ పంటగా సాగుచేసిన కందికి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో దిగుబడి తగ్గింది. పంట చేతికి అందుతుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిలింది. పూత, కోత దశలో వర్షాలు పడకపోవడంతో చీడపీడలు ఆశించి పంట పూర్తిగా దెబ్బతింది. ఎకరా సేద్యం ఖర్చుతో పాటు విత్తనాలు మందుల పిచికారి కోసం ఎకరాకు రూ.22వేల వరకు ఖర్చు చేయాల్సి వచ్చిందని ఆశించిన స్థాయిలో పంట చేతకందక పోవడంతో తీవ్రంగా నష్టపోయవాల్సి వచ్చిందని జిల్లా ఖరీఫ్ రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఖరీఫ్ రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ-క్రాప్ బుకింగ్ ప్రభుత్వం చేపట్టినా కొందరు రైతులు బుకింగ్ చేసుకోలేకపోయారని పంట నష్టపోయిన ఖరీఫ్ రైతులందరినీ అదుకోవాలని కోరుతున్నారు.

అర క్వింటాలు కూడ కష్టమే

సాగు సమయంలో వర్షాలు కురవడంతో వేరుసెనగ స్థానంలో ప్రధాన పంటగా కంది పంటను ఎక్కువగా సాగు చేశాం. వాతావరణ మార్పులతో కంది దెబ్బతిని పూత రాలిపోయిడంతో పంట రాలేదు. ఎకరం కంది సాగు కోసం రూ.20వేలు ఖర్చు చేశాం. పంట చేతికందే పరిస్థితి లేదు.

- రామయ్య, వేరుశనగ రైతు, ఐరాల మండలం

ఏటా నష్టలే

వేరుశనగలో ఏటా నష్టలు రావడంతో ఈ సారి వెరుశనగతో పాటు కంది సాగుచేశాం. మందుల పిచికారీ కోసం డబ్బులు ఖర్చు పెట్టాము వేరుశనగ నష్టాన్ని మిగిల్చింది. కంది పంట చేతికొస్తుదనుకుంటే ఆకులు రాలిపోయి. గింజలు ఉండటం లేదు.

- మహిళరైతు నీలమ్మ, బంగారుపాళ్యం

అధిక టన్నేజీ.. రోడ్డంతా డ్యామేజీ

- నిబంధనలు తుంగలో తొక్కుతున్న గ్రానైట్ మాఫియా
- గ్రామీణ దారుల్లో భారీ వాహనాల్లో బండరాళ్లు తరలింపు
- రోడ్డు కుంగి గుంతలు ఏర్పడ్డ వైనం
- పట్టించుకోని అధికారులు..
- గ్రామీణులను తప్పనితిప్పలు

సీఆర్ కండ్రిగ సమీపంలో రోడ్డు కుంగి భారీ గ్రానైట్ దిమ్మె తరలిస్తుండగా దిగబడిన లారీ (ఫైల్)

ప్రజాశక్తి-వెదురుకుప్పం: రహదారి భద్రత అత్యంత కీలకాంశం. ఆయా జిల్లాల వారిగా ప్రతి మూడు నెలలకోసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు సేఫ్టీ కమిటీ ద్వారా ప్రమాదాల నివారణకు కీలకాంశాలను చర్చిస్తారు. అక్టోబర్ నెలలో చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు సమావేశమై జిల్లా వ్యాప్తంగా 32బ్లాక్ స్పాట్లను గుర్తించారు. పోలీస్, రహదారులు, రవాణా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రమాదాలు జరుగుతున్న కారణాలపై చర్చించి గ్రానైట్ తరలిస్తున్న భారీ వాహనాలు నిబంధనలు తప్పని సరిగా పాటించేలా.. రోడ్డు డ్యామేజీ విషయంలో మరమ్మతులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అయితే కొన్ని ప్రాంతాల్లో అధిక టన్నేజీతో లారీలు రహదారులపై గ్రానైట్ తరలిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. జిల్లాలో అనేక మార్గాల్లో గ్రానైట్ బండల తరలింపు కొనసాగుతూ ఉంటుంది. అయితే గ్రానైట్ బండల కేటాయించిన టన్నేజీ మాత్రమే లారీల్లో తరలించాల్సి ఉంటుంది. కాగా అందుకు బిన్నంగా గ్రానైట్ మాఫియా అడ్డదారులను ఎంచుకొని గ్రామీణ ప్రాంతాల గుండా తరలించేస్తున్నారు. అధిక టన్నేజీ ఒక కారణమైతే.. టోల్‌గేట్‌లు తప్పించడం మరో అంశంగా తెలుస్తోంది. మరీ ముఖ్యంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతంలో భారీ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రోడ్డు కుంగి భారీ గుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఆ గుంతలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెదురుకుప్పం మండలం చిన్నమరెడ్డి కండ్రిగ సమీపంలో గత సంవత్సరం డిసెంబరు 21 బుధవారం రోజున ఓ భారీ గ్రానైట్ లారీ రోడ్డుపై దిగబడింది. మండలంలోని దేవళంపేట వద్ద అధ్వానంగా రోడ్లు కారణంగా మరో గ్రానైట్ లారీ పక్కకు ఒరిగింది. ప్రాణాపాయం తప్పింది. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వెదురుకుప్పం మండలం మీదుగా పక్క రాష్ట్రమైన తమిళనాడుకు భారీ లారీలలో తెల్లరాయి దుమ్మును తరలిస్తున్నారు. టన్నేజీకి మించి రాత్రులలో రవాణా జరుగుతుంది. ఇది ఓ మాఫియా అనే స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో పచ్చికాపల్లం పంచాయతీ సమీపంలో తెల్లరాయి గచ్చు క్వారీలు సుమారుగా ఏడు నుంచి పది వరకు ఉన్నాయి. ఇక్కడ నుంచి లారీ యజమానులు పక్క రాష్ట్రమైన తమిళనాడులోని సిమెంట్ బ్రిక్స్ ఇంటి నిర్మాణ యజమానులతో ఒప్పందాలు కుదుర్చుకుని ఎక్కడ నుంచి రాత్రి సమయంలోనే అధికంగా లారీలలో తరలిస్తున్నారు. గంగాధర నెల్లూరు, శ్రీరంగరాజపురం మండలాల సరిహద్దు ప్రాంతంలో గ్రానేటి దిమ్మెలను లారీల సహాయంతో చిత్తూరుకు, తమిళనాడుకు తరలిస్తున్నారు. ఈ సమయంలోనే లారీలు రోడ్డుపైన దిగబడి స్థానికులు రాకపోవకులకు ఇబ్బంది గురి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఇలా వెదురుకుప్పం మండలంలో నుంచి అధికంగా గ్రానైట్ దిమ్ములను కూడా వెదురుకుప్పం నుంచి చిత్తూరుకు భారీ లారీలలో తరలిస్తున్నారని స్థానికుల వాదన. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని జీడినెల్లూరు నియోజకవర్గ వాసులు కోరుతున్నారు.

అంగన్వాడీలకు బెదిరింపులు..

-సెలవు రోజు కూడా వదలని ఐసిడిఎస్ అధికారులు - వివరాలు సేకరిస్తూ హెచ్చరికలు

సంతకాల సేకరణ చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఐసిడిఎస్ అధికారులు ప్రాజెక్టులలో నాయకత్వం వహిస్తున్న నాయకుల వివరాలను సేకరిస్తూ బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని వెంటనే మానుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36వ రోజు అంగన్వాడీల సమ్మె కోటి సంతకాల సేకరణతో కొనసాగుతున్నదన్నారు. గ్రామగ్రామాన లబ్ధిదారులందరినీ కలుస్తూ అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృతంగా చేస్తున్నారు. ఈ క్రమంలో ఐసిడిఎస్ అధికారులు సెలవు రోజు కూడా అంగన్వాడీలను వదలకుండా వివరాలు సేకరిస్తూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. మిగతా రోజుల్లో సక్రమంగా డ్యూటీ చేయని అధికారులు ఇప్పుడు మాత్రం సెలవులు రోజులు కూడా అంగన్వాడీలను బెదిరింపులకు వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, ఐసిడిఎస్ సంరక్షణ కోసం జరుగుతున్న సమ్మెకు పరోక్షంగా సహకరించాల్సింది పోయి ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో కుప్పం, కార్వేటినగరం, బైరెడ్డిపల్లి ప్రాజెక్టుల సిడిపివోలు ఇష్టారాజ్యంగా బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. వీరిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగ సమయంలో కూడా ఆడపడుచులను వీధిలో పెట్టి వారు మాత్రం పండుగ చేసుకుంటూ సంతోషాలు గడపడం బాధితరాహిత్యం అన్నారు. నేటి నుంచి రాష్ట్రంలో జరిగే నిరవధిక నిరాహార దీక్షలకు ప్రజలందరూ కూడా మద్దతు తెలిపి జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఓటమి భయంతో వైసీపీ దొంగ ఓట్ల దందా..!

- చంద్రగిరిలో జరిగిన అవకతవకలపై ఎన్నికల కమిషన్‌కు కేస్ స్టడీ
- నానిని పరామర్శించిన చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : ఓటమి భయంతో చరిత్రలో లేనివిధంగా వైసీపీ దొంగఓట్ల దందాకు పాల్పడుతోందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గం ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలు ఎన్నికల కమిషన్‌కు కేస్ స్టడీగా తీసుకోవాలని, దొంగఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనల్లో పులివర్తి నాని పెట్రోల్ పోసుకుని గాయాలపాలవ్వడంతో చంద్రబుబ నాయుడు నానిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎక్కడైనా ఓటరు లిస్టును ఎన్నికల అధికారులు చేస్తారు.. కానీ దుర్మార్గంగా రాష్ట్రంలో వైసీపీ నేతలు దొంగఓట్లు చేర్చుతున్నారని, టీడీపీ సానుభూతిపరులు ఓట్లు తొలగిస్తున్నారని అన్నారు. ఓట్ల అంశంలో రాష్ట్రమంతా ఏం జరుగుతోందో చూస్తే... ఎన్నికల కమిషన్‌కు చంద్రగిరి నియోజకర్గం కేస్ స్టడీగా ఉంటుందన్నారు. ఇటీవల ఎన్నికల కమిషన్ తిరుపతి కలెక్టర్, ఎస్పీఎలపై ఆగ్రహం వ్యక్తం చేసిందని, లోక్‌సభ ఉపఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. విచ్చలవిడిగా ఫామ్-6, ఫామ్-7 దొంగఓట్ల చేర్పులు, టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపుపై పులివర్తి నాని ఆరు నెలలుగా పోరాడుతున్నారని, ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో ఆత్మహత్యాయత్నం చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో ఫామ్-6, ఫామ్-7, ఫామ్ -8ను విచ్చలవిడిగా ఉపయోగించారని అన్నారు. ఇవన్నీ చూస్తే ఎన్నికల అధికారులు ఎంతగా అధికారపార్టీ నేతలతో కుమ్మక్కయ్యారో తెలుస్తోందన్నారు. ఓట్ల అవకతవకలు చూడాల్సిన బాధ్యత ఉద్యోగులదని తప్పులు జరిగితే జైలుకు పంపించే అవకాశం ఉన్నా అధికారులు తేలిగ్గా తీసుకున్నారని అన్నారు. సచివాలయ సిబ్బందిని నియమించి అవకతవకలకు పాల్పడుతున్నారు. 10 ఎన్నికలు చూశాను..ఎప్పుడూ ఇలాంటి అవకతవకలు చూడలేదని, వైసీపీ నేతలకు పాస్‌వార్డు ఇవ్వడంతో ఎమ్మార్వో కార్యాలయంలో కూర్చుని నమోదు చేస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్ వ్యవస్థ ఎన్నికల విధుల్లో ఉండదని ఎన్నికల కమిషన్ చెప్పిందన్నారు. వాలంటీర్లు కూడా ప్రజలకు మేలు చేయడం వరకే ఉంటే గౌరవిస్తామని, ఒక పార్టీకే పనిచేస్తే శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. అధికార యంత్రాగాన్ని నేరస్తులుగా తయారు చేస్తున్నారని, కుప్పంలో దొంగ ఓట్లు ఉంటాయని అన్నారు. తప్పించుకోవడానికి దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఇద్దరు నేత కార్మికులు దుర్మరణం

చలపలకోన వద్ద వెలికి తీసిన నేత కార్మికుల మృతదేహాలు

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి పుదుపేటకు చెందిన కార్తిక్ (32), తమిళనాడు సరిహద్దు మద్దూరు గ్రామానికి చెందిన ఉమాకాంత్ (28) అనే ఇరువులు యువకులు మండలంలోని తడుకుపేట శివారుల్లోని తామరగుంటలో మునిగి మృతిచెందారు. అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల మేరకు.. పుదుపేట, మద్దూరుకు చెందిన యువకులు కలిసి మరమగ్గనేత పనులు చేస్తారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగల సమయంలో వీరందరికీ నాలుగు రోజుల పాటు సెలవు వస్తుంది. ఈ సెలవుల్లో వారు ఏదో కొండ, కోన అంటూ ఒక ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడకు విహారానికి వెళ్లి పండుగను ఆనందంగా గడిపి రావడం పరిపాటి. ఇలా మంగళవారం చలపలకోనకు విహారానికి వెళ్లారు. అక్కడే విందుచేసుకున్నారు. వీరిలో కొందరు తామర కొలనులో స్నానానికి దిగారు. స్నానం చేస్తుండగా కార్తిక్, ఉమాకాంత్ అలాగే లోపలకు వెళ్లిపోయారు. ఎంతకు బయటకు రాకపోవడంతో ఎంత శ్రమించినా జాడ కనుగొనలేక పోవడంతో కార్తిక్ సోదరుడు అయ్యప్ప స్థానికంగా ఉన్నవారికి సమాచారం అందించారు. వారు పోలీసులు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వారు మూడు గంటల పాటు శ్రమించి పాతాళ గొళ్లాల ద్వారా మృతదేహాలను బయటకు తీశారు.

ఘనంగా 'జీజేఎం' పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం సీనియర్ నాయకులు జిజేఎం ఛారిటుబల్ ట్రస్ట్ ఛైర్మేన్ గురజాల జగన్మోహన్ పుట్టినరోజు వేడుకులు తెలుగుదేశం శ్రేణులు, జిజేఎం ట్రస్ట్ సిబ్బంది, జిజేఎం యువసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజును పురస్కరించుకొని చిత్తూరు నియోజకవర్గంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి కానుక పేరిట నిత్యవసర సరకులు పంపిణి చేశారు. ఆర్.కళ్యాణ మండపంలో నిర్వహించిన పుట్టినరోజులు వేడుకల్లో తెలుగుదేశం ముఖ్యనేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జగన్మోహన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ హాస్య నటుడు సప్తగిరి ప్రసాద్ స్వయంగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గాంధీ విగ్రహం ఎదుట సోమవారం సాయంత్రం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.

పండుగ వేళ సరుకుల గోల

సర్కారు తీరుతో సంసారాల్లో లొల్లి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సంక్రాంతి పండగ సందర్భంగా సరుకులు కొనాలి అంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు పెరిగిన ధరలు ఇబ్బందికరంగా మారింది. గత నెల రోజులుగా కార్మికుల సమ్మె బాట పట్టడంతో, వేతనాలు లేక, భార్య పిల్లలకి కనీసం కడుపునిండా తిండి పెట్టలేక కాపురాల్లో గొడవలు ఏర్పడ్డాయి. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ తీరే కారణం కావడం గమనార్హం.



సంక్రాంతి, కనుమ తెలుగు వారి ముఖ్య పండగలు.. పేదవారు సైతం, అల్లుళ్ళు, కోడలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని భావిస్తారు. కానీ మధ్యతరగతి ప్రజలు సైతం ఈ పండలను జరుపుకోవాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి. మాంసాహారం మాట దేవుడెరుగు.. కనీసం కూరగాయలు, ఆకుకూరలతో వచ్చిన బంధువులకి సంతృప్తిగా భోజనం పెట్టాలన్నా ఇబ్బందిగా మారింది. మార్కెట్లో కిలో వంకాయలు రూ.60లు, కిలో బెండకాయ రూ.120లు, బీన్స్ కిలో 80, క్యారెట్ కిలో 50, ఉల్లిగడ్డ కిలో 40, పచ్చిమిర్చి కిలో 60, టమోటా కిలో 30, గోంగూర కట్ట పది రూపాయలు, ఆకుకూర కట్ట 20, పుదీన కట్ట 10, తెల్ల గడ్డలు కిలో రూ.400లు, ఎండి మిరపకాయలు కిలో రూ.400, బెల్లం కిలో రూ.60, చక్కెర కిలో రూ.48, బియ్యం కిలో రూ.66లు, సన్‌ఫ్లవర్ ఆయిల్ కిలో రూ.160లు ఇలా నిత్యావసర సరుకులు ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయి. తెలుగువారికి అతి ప్రాముఖ్యమైన సంక్రాంతి పండుగను సైతం, పేదవారు సామాన్యులు జరుపుకునేని పరిస్థితి ఏర్పడింది. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, సర్వ శిక్షణ కేంద్రం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, 104, 108, 102 సిబ్బంది ఇలా రకరకాల విభాగాలు చెందిన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలపై స్పందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడంతో పాటు, రెచ్చగొట్టే ధోరణి ప్రవర్తించడంతో కనీసం వారికి వేతనాలు కూడా అందుబాటులోకి రావడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే పండుగలు ఎలా జరుపుకోవాలని పాలకుల తీరు వల్ల, అహర్నిశలు కష్టపడే కార్మికుల బతుకులు, సంక్రాంతి పండుగ సందర్భంగా చీకటి అలుముకుంది. పండగలు సైతం పట్టించుకోకుండా కార్మికులు తమ జీవితాలు బాగుపడితే చాలునని ఆందోళన పట్టడానికి ప్రభుత్వ తీరే కారణం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు ఓట్ల రాజకీయాలకు పాల్పడడమే నిదర్శనం. ఇప్పటికైనా పాలకులు స్పందించి, కార్మికులు చేపట్టిన న్యాయమైన ఉద్యమ పరిస్థితులను గుర్తించి, వారికి న్యాయం చేసేందుకు కృషి చేయాలని, వారి కుటుంబాలు సైతం బాగుపడేందుకు సహకరించాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

గోవులను రక్షించుకుందాం..
సంస్కృతిని కాపాడుకుందాం

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పిలుపు నిచ్చారు. తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర గోసంరక్షణశాలలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా గో మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ, గోవు గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు గోపూజ కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టినట్టు తెలిపారు. తిరుపతి, పలమనేరులోని గోశాలల్లో 2,500కు పైగా గోవులు ఉన్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవారి ఉత్సవాలలో, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవాల్లో, స్థానిక ఆలయాలలో జరిగే ఉత్సవాలలో గో శాలలోని ఏనుగులు, అశ్వాలు, వషభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుమల శ్రీవారికి దేశీయ గోజాతుల పాల నుండి తీసిన వెన్నను సమర్పిస్తున్నట్లు తెలియజేశారు. పూర్వకాలం నుండి కనుమ పండుగ రోజున గోపూజకు చాల ప్రాదాన్యత ఉందన్నారు. గోవును పూజించడం వలన పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగా వుంటుందని తెలిపారు. ఇప్పటి వరకు దాతలు రూ.250 కోట్లకు పైగా "ఎస్వీ గో సంరక్షణట్రస్టు" కు విరాళాలు అందించినట్లు వివరించారు. అంతకుముందు చైర్మన్ గోశాలలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గౌరిపూజ, తులసిపూజలో పాల్గొన్నారు. తర్వాత గజరాజులు, అశ్వాలు, వషభాలు, గోవులకు పూజలు చేసి కర్పూర హారతులు సమర్పించి, వాటికి దాణా అందించారు. ఎస్వీ గోశాల సంచాలకులు డాక్టర్ హరనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ గోసంరక్షణ ట్రస్టు సభ్యులు రాం సునీల్ రెడ్డి , శ్రీధర్, ఎవీ బీసీ సిఈవో షణ్ముఖ కుమార్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక 32వ డివిజన్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహిస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. ఆరోగ్య సురక్ష క్యాంపులో కంటి వైద్యనిపుణులు, కీళ్లు, ఎముకలు నిపుణులు, గైనిక్ (స్త్రీల వైద్యులు) ఇతర ఆరోగ్య సమస్యలు వైద్యులు పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ఆత్మీయ సమావేశంలో విజయానందరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మంగళవారం గుడిపాల మండలంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, ఎపిఎస్ ఆర్‌టిసి వైఎస్ ఛైర్మేన్ విజయానందరెడ్డి పాల్గొన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి తిరిగీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. గుడిపాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

నేడు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-నగరి: మంత్రి ఆర్కేరోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి, కొండచుట్టు ఉత్సవం సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నియోజవర్గ వ్యాప్త ముగ్గుల పోటీలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి పగలు 12 గంటల వరకు ఈ పోటీలు జరగనుంది. పోటీలో విజేతలకు ప్రథమ బహుమతిగా 40ఇంచ్‌ల ఎల్‌ఈడీ టీవీ, ద్వితీయ బహుమతిగా 7.5 కేజీల వాషింగ్ మెషిన్, తృతీయ బహుమతిగా టైలరింగ్ మెషిన్, పది మందికి టేబుల్ ఫ్యాన్, పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రెషర్ కుక్కర్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే మహిళలు పేరు, ఊరు, వాట్సప్ నెంబరు తదితర వివరాలను 9642388889, 9100703665, 8019999969 సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

కాంగ్రెస్ నేతకు పరామర్శ

జయచంద్రని పరామర్శిస్తున్న పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని దేవరగుడిపల్లి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత జయచంద్రని మంగళవారం జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పరామర్శించారు. జయచంద్ర గత వారం ఆపెండెక్స్ ఆపరేషన్ చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఆయనను పరామర్శించి ఆరోగ్యం పట్ట జాగ్రత్త వహించాలని సూచించారు. పిసిసి డెలిగేటు, పరదేశీ ఆయన వెంట ఉన్నారు.

మాజీ జమీందార్ మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మాజీ జమీందారు ముద్దు బంగారు సుబ్బరామప్ప మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉండి మృతి చెందారు. ఈయన మాజీ జమీందారుగా మొట్టమొదటి బంగారుపాలెం సర్పంచ్‌గా మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలిసిండు మొగిలిశ్వరస్వామి ఆలయ వంశపార ధర్మకర్తగా వ్యవహరిస్తూ ప్రజలకు దగ్గరయ్యారని అదేవిధంగా వాళ్ళ వంశస్థులు కుమార్‌రాజా, విజయ్‌కుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారని ఆయన మృతి బంగారుపాలెం పంచాయతీకి తీరని లోటని అన్నారు. బుధవారం అంత్యక్రియలు చేపడుతున్నట్టు విజయ్‌కుమార్ తెలిపారు.

శ్మశానానికి విద్యుత్ లైన్ ఏర్పాటు

ప్రజాశక్తి-పుంగనూరు: పట్టణంలోని దళితవాడలకు చెందిన శ్మశాన వాటికకు విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసినట్లు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజా తెలిపారు. నక్కబండ స్మశాన వాటికలో మంగళవారం విద్యుత్ లైన్లు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించినట్లు వివరించారు. గత కొంతకాలంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో దళితుల శ్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలు దఫాలుగా డిమాండ్ చేశామని దీని దృష్టిలో ఉంచుకొని మంత్రి ఆదేశాలతో విద్యుత్‌శాఖ సమస్యను పరిష్కరించారని చెప్పారు. శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసిన ఎంపీపీ భాస్కర్ రెడ్డి, మండల తహశీల్దార్ సీతారాం, విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పురవీధుల్లో ఊరేగిన వేణుగోపాలస్వామి

స్వామివారిని ఊరేగిస్తున్న ఆలయ అధికారులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం వేణుగోపాలస్వామి ఆలయంలో కనుమ పండుగను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారికి అభిషేకించారు. సుందరంగా అలంకరించారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్‌బాబు, టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్, అర్చకులు నారాయణదాసరి, గోపాలఆచారి పాల్గొన్నారు.

విలేకరులకు సంక్రాంతి కానుక

సంక్రాంతి కానుక అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పాత్రికేయులు గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత అని పూతలపట్టు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మురళీమోహన్ అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో మండలంలోని విలేకరులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌నాయుడు, జనార్దన్‌గౌడ్, జయచంద్ర నాయుడు, హేమచంద్రనాయుడు, లోకనాథంనాయుడు, కమలనాథ్‌రెడ్డి, వంశీ చౌదరి, రమేష్, షబ్బీర్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లెకు విచ్చేసిన మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం జిడి నెల్లూరు ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ దంపతులు కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువకప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు చెబుతున్న థామస్

సంక్రాంతి వచ్చె.. సంబరం తెచ్చె

నగరి: గోపూజ చేస్తున్న మంత్రి

వెదురుకుప్పం: గోవులకు పూజ చేస్తున్న చిన్నారులు

సోమల: చిట్లాకుప్ప వేసి కాటమరాజు పూజలో గ్రామస్తులు

పలమనేరు: ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీపీఎం నేత గిరిధర గుప్తా

ప్రజాశక్తి-నగరి: నగరి మున్సిపల్, మండల ప్రాంతాల్లో సోమవారం సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని పట్టణంలోని వీధులు రంగవల్లికలతో ముస్తాబయ్యాయి. రాత్రిపూట పండగ ముగ్గులు వేయడంలో మహిళలు ఉత్సాహం చూపారు. పెద్దలు, పిల్లలు కొత్త దుస్తులతో కోలాహలంగా కనిపించారు. మహిళలు కొత్త కుండల్లో పొంగళ్లు పెట్టి సూర్యునికి నైవేద్యం పెట్టి సంక్రాంతిని నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లారు. మంగళవారం పశువుల పండుగను వైభవంగా చేపట్టారు. పశువులను శుభ్రపరచి వాటిని అలంకరించారు. కొత్త గంటలు కట్టి వాటి కొమ్ములకు రంగులు వేశారు. పూలదండలు వేసి హారతులు ఇచ్చి మొక్కుకున్నారు. వీధుల్లో పశువుల వైభవాన్ని తెలిపే ముగ్గులు వేసి పశువుల పట్ల ఉన్న భక్తిని చాటుకున్నారు.

కనుమ కమ్మనైన అనుభూతులు నింపాలి: రోజా

కనుమ ప్రజలకు కమ్మనైన అనుభూతులను నింపాలని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని గోమాతకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు నెలవన్నారు.

వెదురుకుప్పం: మండలంలో కనుమ పండుగను రైతుల కుటుంబాలు, ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం రైతులు తమ ఇంటి ఆవరణంలో పశువులకు పూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల పండుగ సాంప్రదాయంగా సాగింది.

గుడుపల్లి: మండలంలో కనుమ పండుగ సందర్భంగా గుడిపల్లి మండలానికి చెందిన కాలనీ వాసులు అన్నదానం నిర్వహించారు. మూడు రాష్ట్రాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి అన్నదానం, నీటి సౌకర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రమణ్యం, భరత్, వినోద్, ఇమత్ ఉల్లా ప్రకాష్, హంసగిరి, మంజు తదితరులు పాల్గొన్నారు.

సోమల: సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా ప్రజలు మండలంలో ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగ సందర్భంగా పశువులను అందంగా అలంకరించి సాయంత్రం చిట్లాకుప్ప వద్ద

గుడుపల్లి: కనుమ పండుగ సందర్భంగా అన్నదానం చేస్తున్న స్థానికులు

కాటమరాజుకు పూజలు చేసి చిట్లాకుప్పచుట్టు పశువులను తిప్పి ఎలాంటి వ్యాధులు జబ్బులు రాకుండా చూడాలని కాటమరాజుకు వేడుకున్నారు. ఆవులపల్లెలో జల్లికట్టు నిర్వహించి పశువులను తరుముతూ యువకులు గ్రామస్తులు ఆనందోత్సాహాల మధ్య పండుగ జరిపారు.

సీపీఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని నీళ్ళకుంట గ్రామంలో మంగళవారం సంక్రాంతి సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ జరిగింది. సంక్రాంతి ముగ్గుల పోటిలో విజేతలకు సీపీఎం పట్టణ కార్యదర్శి గిరిధరగుప్తా, రాజా, జయంతి బహుమతులు ప్రదానం చేశారు.

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నాటు తుపాకీతో స్నేహితుడిని హత్య చేసిన కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఏగువకంతల చెరువు పంచాయతీ నాగలాపురం గ్రామానికి చెందిన ఉమాపతి శుక్రవారం రాత్రి నాగలాపురం అటవీ ప్రాంతంలో తుపాకీతో కాల్చి చంపిన ఘటనలో నిందితులు నాగరాజ్, వెంకటేశులు, పాండ్యా, శేఖర్‌లను అదుపులో తీసుకొని విచారించినట్లు తెలిపారు. నాగరాజు తుపాకితో కాల్చాడంతో ఉమాపతిని గుర్తించి గ్రామ సమీపంలోని బండవద్దకు తీసుకొచ్చే సరికే మృతి చెందాడని ఆ నలుగురు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు వివరించారు. సమావేశంలో సిఐ నాగరాజ్ రావు, ఏఎస్ఐ మల్లప్ప సిబ్బంది ఉన్నారు.

సారా స్వాధీనం

ప్రజాశక్తి-సోమల: నాటు సారా తయారుచేస్తున్న స్థావరాలపై దాడులు చేపట్టి సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. అందిన సమాచారం మంగళవారం మండలంలోని 81చిన్న ఉప్పరపల్లి పంచాయతీ గురికానివారిపల్లె సమీపంలో సారా ఊటను గుర్తించామన్నారు. 200లీటర్ల ఊటను ధ్వంసం చేసి 12లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఎస్.నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లి అటవీ ప్రాంతంలో జరిపిన మరో దాడిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం: సజ్జాద్

ప్రజాశక్తి-పుంగనూరు: కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో పూర్వ వైభవం వస్తుందని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు ఎస్.సజ్జాద్ బాషా అన్నారు. ఏపీసిసి నూతన అధ్యక్షురాలుగా వైయస్ షర్మిలను ఎన్నుకోవడంపై మంగళవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షులుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలుగా ఎన్నుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన సరికొత్త ఒరవడి సృష్టిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. షర్మిల నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు కార్యకర్తలకు మంచి జరుగుతుందన్నారు.

కోదండ రామాలయానికి విరాళం

విరాళం అందిస్తున్న దాత

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం.కొత్తూరు పంచాయతీ పరిధిలోని రామసముద్రం గ్రామంలో కోదండరామస్వామి దేవాలయం గుడి ధర్మకర్త గజేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవస్థానానికి ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. ఆలయానికి దాత మణికంట విరాళాన్ని అందజేశారు.

'జయహో బీసీ సభను జయప్రదం చేయండి'

రామకుప్పం: రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలో ఈనెల 23న జరుగబోయె జయహో బీసీ సభను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి పత్రా నారాయణ చారి, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు జగన్నాథం పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద నేతలు, కార్యకర్తలు ప్రచార రతాన్ని ప్రారంభించారు. బీసీల ఐక్యతను చాటేందుకు ప్రతి ఒక్కరు సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, సుబ్రీ, టీవీ రవి, విశ్వనాథ్, వెంకటాచలం, విజయ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని మణీంద్రం గ్రామంలో టీడీపీ కార్యకర్త మునెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం టిడిపి నేతలు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములురెడ్డి, వెంకటరమణ, జ్ఞానశేఖర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా..: థామస్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: జీడీ నెల్లూరు ఎమ్మెల్యే ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. మండలంలోని బుక్కాపట్నం పంచాయతీలో మంగళవారం 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ఓటర్లను అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ నాయుడు, స్వామి దాస్, శ్రీధర్ యాదవ్, జ్యోతి యాదవ్, దేవ సుందరం, వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, దేవరాజు రెడ్డి పాల్గొన్నారు.

'నాడు-నేడు'తో నూతన సంస్కరణలు

- స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మంత్రి పెద్దిరెడ్డి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పాఠశాలలో వివేకానంద విగ్రహాన్ని ప్రారంభించి జాతీయ జెండా ఎగురవేసి అనంతరం స్వర్ణోత్సవ సభ ఉద్దేశించి మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సంస్కరణల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టి పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా పుస్తకాలు యూనిఫాం మధ్యాహ్న భోజనం, ట్యాబుల పంపిణీ, అమ్మఒడి వంటి అనేక పథకాల ద్వారా ప్రణాళికలతో అభివృద్ధి చేస్తున్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో 4 అదనపు తరగతి గదులు మరిన్ని సౌకర్యాలు ఆడిటోరియం కావాలని ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ మంత్రిని కోరగా జడ్పీ సీఈవో జడ్పీ చైర్మన్ సర్వశిక్ష అభియాన్ వారితో మాట్లాడి కచ్చితంగా నిధులు మంజూరు

స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి పెద్దిరెడ్డి

చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించి గతంలో సైన్స్ ఫెయిర్‌లో జిల్లాస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ స్థాయికి ఎదిగానని ప్రభుత్వ పాఠశాలలలో చదివిన ఎంతోమంది అనేక ఉన్నత స్థాయిల్లో ఉన్నారని విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తుపై దృష్టి సారించి ఎదగాలని కోరారు. జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల విద్య భవిష్యత్తుకు పునాదిగా ఆలోచించి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనలో ప్రత్యేక శైలిని అవలంబించాలని కోరారు. కాగా పలువురు విద్యార్థులను, పూర్వ విద్యార్థులను, క్రీడాకారులను, గ్రామస్తులను ప్రత్యేకంగా మంత్రి ఎంపీ జడ్పీ చైర్మన్ అభినందిస్తూ వారికి బహుమతులను అందజేశారు.

ఘనంగా 'నురువి'లో పొంగల్ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వేలూరులోని నురువి ఆసుపత్రిలో పొంగల్(సంక్రాంతి) ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐక్యతా పొంగల్ పేరుతో వైవిధ్యంగా, వ్యవసాయాన్ని ప్రతిబింబించే విధంగా ఈ పండుగను నురువి ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ జీవి సంపత్ అధ్వర్యంలో నిర్వహించారు. తమిళుల సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను, తమిళ సంప్రదాయ వస్త్రధారణ, ఘనకీర్తిని తెలిపేలా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సంపత్ మాట్లాడుతూ ఈ పండుగ రైతులకు అంకితమని, తమిళనాడుతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని తమిళ ప్రజల కుల మతాలకు అతీతంగా సామరస్యం, సమానత్వానికి ప్రతీకగా పొంగల్ పండుగను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, యాజమాన్యం సిబ్బంది, పారా మెడికల్ ఉద్యోగులు పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్ సంపత్‌తో పాటు, వైస్ ఛైర్ పర్సన్, అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ అరవిందన్ నాయర్, మెడికల్ సూపరింటెండెంట్ జాకబ్ జోస్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్, దిలీప్ మాథయ్, వెంకటరంగం, నందకుమార్ పాల్గొన్నారు.

కుండలో పొంగలి వండుతున్న డాక్టర్ సంపత్

యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలంలో యాదవ సంఘం అధ్యక్షు లు, కార్యదర్శులను మంగళవారం ఎన్నుకు న్నారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా మంత్రి కార్యా లయంలో వడమాల పేట మండలం యాదవ సంఘం అధ్యక్షుడు వి.రమేష్ , ప్రధాన కార్యదర్శి పరుశురాం, ఉపాధ్య క్షుడు వై సుధా యాదవ్ , గౌరవ అధ్యక్షుడు కే సదాశివయ్య, ట్రెజరర్ చిన్నప్పలను మంత్రి సన్మానించారు. నూత నంగా ఎన్ను కున్న యాదవ సంఘం సభ్యులతో కలిసి యాదవ సంఘానికి సంబం ధించిన సమస్యలు, అభివృద్ధి సంక్షేమంపై సమీక్షిం చారు. మంత్రి దృష్టికి తీసు కెళ్లిన సమస్యలను త్వరలో పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వడమాల పేట మండలం యాదవ సంఘం నాయకులు నందయ్య, వెంకట సుబ్బయ్య, ధర్మయ్య, రాజేంద్ర, పాపయ్య, జయరాం, యాదవ

యాదవ సంఘం కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి రోజా

సంఘం మాజీ అధ్యక్షుడు ఆనందయ్య, మాజీ కార్యదర్శి రవి, వైసిపి ముఖ్య నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మోక్షం ఏదీ?

- ప్రమాదకరంగా గుంతలు - ఆందోళనలో వాహన చోదకులు

ప్రజాశక్తి- నారాయణవనం: మూడేళ్లకు పైగా రోడ్ల మరమ్మతుల విషయం పట్టించుకునే దిక్కు లేకపోవడంతో నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం , వరదయ్యపాలెం మీదగా వెళ్లే పుత్తూరు -చెన్నై జాతీయ రహదారిలో వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీరం.. ప్రధానంగా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్య ను పలుమార్లు తీసుకువెళ్లినా ఫలితం శూన్యమని వాహనదారులు వాపోతున్నారు. ప్రధానంగా సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని నారాయణవనం, పుత్తూరులోని చెన్నై జాతీయ రహదారి రోడ్డు దుస్థితికి చేరింది. ఈ కారణంగా ఆంధ్ర - తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు రోడ్డులో వెళ్లే వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు శ్రీ సిటీలోనే వివిధ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు సైతం ఈ రోడ్డు మార్గం లోనే ఎక్కువగా రాక పోకలు సాగిస్తున్నారు. మరమ్మతులు లేకపోవడంతో మోకాలు లోతులో గుంతలు పడిపోవడం, కొన్ని కీలక మలుపులు వద్ద రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది.

పడితే పుత్తూరు కట్టే..!

వర్షాకాలంలో ఈ రోడ్డు మీద ఉన్న గుంతలు తెలియక అనేక మంది ప్రమాదాలకు గురి అవుతున్నారు. నారాయణవనం, పాలమంగళం, పిచ్చాటూరు, నాగలాపురం, వరదయ్యపాలెం, సత్యవేడు ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో ఈ రోడ్డు మీదే రాకపోకలు

గుంతలమయమైన పుత్తూరు- చెన్నయ్ జాతీయ రహదారి

సాగిస్తున్నారు. గుంతల్లో పడితే కాలు, చేయి విరిగి పుత్తూరు కట్టు కట్టుకొని సుమారు నెలరోజులు పాటు ఇంటి వద్ద ఇబ్బందులు పట్టేవారు అనేక మంది ఉన్నారు. అంతే కాక ప్రాణాలు కోల్పోయి ఇంటికి దిక్కు లేక ఉన్నవారూ ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి యుద్ధ ప్రతిపదికన ఈ రహదారికి మరమ్మతులు చేయాలని పలువురు గ్రామస్తులు, వాహన చోదకులు కోరుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం వుంది.

ఐక్యత చాటడమే సంక్రాంతి ప్రత్యేకత: టిఎస్ఆర్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఐక్యతతో అందరిని కలుపుకొని అన్ని మతాలతో తేడా లేకుండా ఐక్యత సంప్రదాయ పూర్వీకుల పద్ధతుల గొప్పతనాన్ని సాటి చెప్పేది సంక్రాంతి పండుగ ప్రత్యేకత అని మాజీ టూరిజం డైరెక్టర్ తిరుమర్ల సురేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సొంత నివాసమైన వెస్ట్ వరత్తూరులో పలు గ్రామాల గొబ్బెమ్మ బృందాలతో కలిసి కనుమ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, సంక్రాంతి, సంప్రదాయ పండుగలు ఐక్యతకు పట్టుకొమ్మలుగా నిలుస్తాయని అందుకే భారతదేశం ఇప్పటి వరకు ప్రపంచ దేశాలలో ఒక మంచి ప్రజాస్వామ్య గుర్తింపు కలిగిన దేశంగా వెలుగుతోందని మాజీ టూరిజం డైరెక్టర్, వినాయక ట్రస్ట్ అధినేత సురేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. పండుగలు ఏ ఒక్క వర్గానికి సొంతం కాదని సాటి చెప్పేది సంక్రాంతి పండుగను ఆయన తెలిపారు. తన వంతు సాయంగా గొబ్బెమ్మల బృందానికి, ఇతరులకు సురేందర్ కుమార్ రెడ్డి చేయూతను అందిస్తున్నారు.

నేడు మానవహారం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈనెల 17న బుధవారం ఉదయం 10 గంటలకు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, మానవహారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

IN THE HIGH COURT OF JUDICATURE AT MADRAS
(Intellectual Property Rights Division)
(T) O.P.(TM) NO. 394 OF 2023
M/s. Star Plastics .....Petitioner
Versus
V. Chandrasekar and another .....Respondents
To
Mr. V. Chandrasekar, 61/5A & 61/5B, Desuruagaram (Village & Post), Nagari (Mandal), Nagari, Chittoor - 517591 ...1st Respondent
The above Original Petition(TM) came up for hearing on 04-01-2024 before the Hon'ble Madras High Court and His Lordship was pleased to order Notice to you through paper Publication returnable on 07-02-2024.
Take notice and appear before the Hon'ble High Court of Judicature at Madras on 07-02-2024 at 10.30 a.m. either in person or through your counself ailing which the Original Petition (TM) will be heard and decided in your absence.
A. Swaminathan
Counsel for Petitioner